VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING, SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 319, పేజీలు - 08
సోమవారం, మార్చి 4, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# మజ్లిస్ కోటను బీజేపీ బద్దలు కొడుతుందా.?

- మహిళా అభ్యర్థికి చాన్స్ ఇచ్చిన బీజేపీ
- బీజేపీ మహిళా అభ్యర్థి మజ్లిస్ కోటను బద్దలు కొడతారా.?
- సంచలనానికి చాన్స్ ఎంత.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ ఎంపీ స్థానంలో బీజేపీ కొత్త అభ్యర్థిని ప్రకటించింది. అసదుద్దీన్ ఒవైసీ కోటను బద్దలు కొట్టేందుకు కొత్త వ్యూహాలను రచిస్తోందా.? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. తొలి నాళ్లలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అయిన ఈ స్థానం 1984 నుంచి ఎంఐఎం చేతిలోకి వెళ్లిపోయింది.నాడు అక్కడి ఎంఐఎం అభ్యర్థిగా ఉన్న సలావుద్దీన్ ఒవైసీ 2004 వరకు వరుసగా ఆరు పర్యాయాలు విజయం సాధించగా, ఆయన మరణం తర్వాత వారసుడైన అసదుద్దీన్ నేటి వరకు ఎంపీగా గెలుస్తూ వచ్చారు. రాష్ట్రంలో ఎక్కడా బీజేపీ ఉనికిలేని రోజుల్లోనూ ఈ స్థానంలో ఎంఐఎంకి గట్టి ప్రత్యర్థిగా బీజేపీ నిలుస్తూ వస్తోంది.

**- హైదరాబాద్ పరిధిలో త్రిముఖ పోరు**

దేశ వ్యాప్తంగా మోడీ ప్రభ వెలిగిపోతున్న ఈ సమయంలోనైనా ఒక్కసారి హైదరాబాద్ ఎంపీ సీటు గెలవాలని ఆ పార్టీ అధిష్ఠానం గట్టి పట్టుదలగా ఉంది. అందుకే, బలమైన అభ్యర్థిని రంగంలోకి దించి విజయాన్ని సాధించాలని, తద్వారా అసదుద్దీన్, అతని పార్టీకి చెక్ పెట్టాలని ఆ పార్టీ భావిస్తున్నట్టు సమాచారం. మొన్నటి వరకు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఒవైసీ ప్రభావం ఎంతో కొంత తగ్గిందని, దీనికి తోడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎంఐఎంని గట్టిగా ఢీ కొట్టే ప్రయత్నం చేస్తోందని, కనుక ఈసారి ఇక్కడ త్రిముఖ పోరు గట్టిగా ఉంటుందని బీజేపీ అంచనా వేస్తోంది. కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, ఫిరోజ్ ఖాన్ అభ్యర్థులుగా బరిలో నిలిస్తే ఈసారి ఇక్కడ భారీగా ముస్లింల ఓట్లలో చీలిక రావొచ్చని బీజేపీ అంచనా వేస్తోంది. ఈ సమయంలో బలమైన, కొత్త ముఖాన్ని రంగంలోకి దించితే ఒవైసీ మీద గెలుపు సాధ్యమేనని అంచనా వేస్తోంది.

**మహిళా అభ్యర్థితో కొత్త ప్రయత్నం**

కొంపెల్ల మాధవీలత ను బీజేపీ అభ్యర్థిగా ప్రకటించింది. పాతబస్తీలో పుట్టి పెరిగిన మాధవీలత కోఠి మహిళా కళాశాలలో అనంతరం నిజాం కాలేజీలో విద్యాభ్యాసం చేశారు. రాజనీతి శాస్త్రంలో ఎంఏ చేశారు. ఈమె భరతనాట్య కళాకారిణి కూడా.

6లో ▶

## బీజేపీకి రూ.2000 విరాళంగా ఇచ్చిన ప్రధాని

- ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని విజ్ఞప్తి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధాని నరేంద్ర మోదీ భారతీయ జనతా పార్టీకి విరాళం ఇచ్చారు. రూ. 2 వేలను బీజేపీకి ప్రధాని మోదీ తన వంతు విరాళం అందించారు. అనంతరం ఇందుకు సంబంధించిన రశీదును సోషల్ మీడియా వేదికగా మోదీ పంచుకున్నారు. బీజేపీని బలోపేతం చేయడానికి, వికసిత్ భారత్ నిర్మించేందుకుగానూ తన వంతు సాయంగా రూ. 2 వేలు అందించానని మోదీ పేర్కొన్నారు. దేశ ప్రజలు సైతం తమకు తోచినంత విరాళం అందించాలని పిలుపునిచ్చారు. నమో యాప్ ద్వారా విరాళం అందించాలని కోరారు. జాతి నిర్మాణం కోసం విరాళాలు అందించండి, వికసిత్ భారత్ ను నిర్మిద్దామని దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. తాను విరాళం అందించిన ఫొటోను ప్రధాని మోదీ సోషల్ మీడియాలో షేర్ చేయగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో ప్రధాని మోదీ బీజేపీ పార్టీకి విరాళం ఇవ్వడంతో పాటు, దేశ ప్రజలను సైతం తమ వంతు విరాళం అందించాలని పిలునివ్వడం హాట్ టాపిక్‌గా మారింది.

6లో ▶

## అతికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత

- ఎంపీ అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు
- ఇద్దరు ఎంపీ అభ్యర్థులు ఖరారు - బీజేపీతోనే పోటీ అన్న గులాబీ బాస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ బీఆర్ఎస్ నేతలతో ఆదివారం నాడు కేసీఆర్ సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 12న సెంటిమెంట్‌గా వస్తున్న ఎస్సారార్ కాలేజీ గ్రౌండ్స్‌లో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.



6లో ▶

## హైదరాబాద్‌లో మొగోడే దొరకలేదా.?

- సొంత పార్టీపై రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీ అధిష్ఠానం తెలంగాణలో 9 మంది ఎంపీ అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ లిస్టులో ముగ్గురు బీజేపీ సిట్టింగ్ ఎంపీలతో పాటు ఇటీవలే కారు దిగి కాషాయం కప్పుకున్న మరో సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్‌కు అవకాశం కల్పించింది అధిష్ఠానం. మరోవైపు ఈటల

6లో ▶

## అన్ని వర్గాలను మెప్పించేలా వైసీపీ మేనిఫెస్టో

- వైఎస్సార్సీపీ మేనిఫెస్టో 'సిద్ధం' - 15 లక్షల మంది సాక్షిగా విడుదల
- కలిసొచ్చిన అదే సెంటిమెంట్ రిపీట్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల సంబురానికి సమయం ఆసన్నమైనా కొద్దీ రాజకీయ పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. ప్రతిపక్షాల కంటే అధికార పార్టీ అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు అడుగులు ముందే ఉంటోంది. ఇప్పటికే దాదాపు అన్ని స్థానాలకు అభ్యర్థులను కూడా ఖరారు చేశారు పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. మరోవైపు సిద్ధం సభలతో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తూ జనాల్లో ఫ్యాన్ గాలి గట్టిగా వీచేలా కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఎన్నికలకు అతి కీలకమైన మేనిఫెస్టోను కూడా జగన్ సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఈ మేనిఫెస్టోను విడుదల చేసేందుకు ముహూర్తం కూడా ఖరారు చేసినట్టు సమాచారం. ఈ నెల 10న బాపట్ల జిల్లా

6లో ▶



## సచివాలయం తాకట్టు ఎంత సిగ్గు చేటు

- జగన్‌పై చంద్రబాబు ఫైర్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం జగన్ మీద మరోసారి విమర్శలు గుప్పించారు. ఎక్స్ వేదికగా సీఎం మీద ఆరోపణలు చేశారు. సచివాలయాన్ని తాకట్టుపెట్టి అప్పులు తేవడం ఏమిటంటూ ప్రశ్నించారు. ఇది ఏపీకి చాలా అవమానం అంటూ సీఎం జగన్ తీరు మీద విరుచుకుపడ్డారు. జగన్ తాకట్టుపెట్టింది భవనాలను కాదు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.'రూ.370 కోట్లకు రాష్ట్ర పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టడమేంటి.? జగన్ తాకట్టు పెట్టింది భవనాలను కాదు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని. ముఖ్యమంత్రి సమున్నతమైన ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను నాశనం చేశారు. అసమర్థ, అహంకార పాలనలో ఏం కోల్పోతున్నామో ఆలోచించాలి' అని చంద్రబాబు ట్వీట్ చేశారు. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సైతం ఏపీ ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. జగన్ తెస్తున్న అప్పులను చూసి ఆర్థికవేత్తలకు, మేధావులకు సైతం మైండ్ బ్లాంక్ అవుతోందంటూ విమర్శించారు రాష్ట్రాన్ని 12న్నర లక్షల కోట్ల అప్పులపాలు చేసిన సీఎం జగన్ ఇప్పుడు ఏకంగా సచివాలయాన్నే తాకట్టు పెట్టారన్న వార్త చూసి ఉదయాన్నే షాక్ తిన్నానని చెప్పారు. దీనికి వైసీపీ మేధావులు ఏం సమాధానం చెప్తారంటూ ప్రశ్నించారు. ఎంత సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ శ్రీలంక తమ పాలనా కేంద్రాన్ని తాకట్టుపెట్టలేదన్న లోకేష్ ఇప్పుడు మన రాష్ట్రాన్ని శ్రీలంకతో పోల్చడం కూడా కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు.ఇంత కంటే దిగజారలేరు అని అనుకున్న ప్రతిసారీ

6లో ▶

## కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నియామకం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్లు నిర్మాణాన్ని పరిశీలించేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీని నియమించింది. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ సారథ్యంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. ఇందులో యు.సి. విద్యార్థి, ఆర్.పాటిల్, శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్ సభ్యులుగా ఉన్నారు. ఎన్డీఎస్ఏ డైరెక్టర్ (టెక్నికల్) అమితాబ్ మీనా

6లో ▶



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే

- నెరవేరనున్న పొంగులేటి శపథం
- కుటుంబ సమేతంగా భేటీ అయిన తెల్లం వెంకట్రావ్ - మరోసారి తెరపైకి పార్టీ మార్పు వార్తలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణలో జంపింగ్ జపాంగుల పర్వం ఊపందుకుంటోంది. ప్రతిపక్ష పార్టీగా మారిన బీఆర్ఎస్ నుంచి ఒక్కొక్కరిగా నేతలు అధికార కాంగ్రెస్ బాట పడుతున్నారు. ఇప్పటికే ఎంపీ వెంకటేష్ నేత గులాబీని వీడి హస్తం గూటికి చేరుకున్నారు. మరో ఎంపీ బీబీ పాటిల్ కారు దిగి కమలం కండువా కప్పుకున్నారు. మరికొందరు కీలక నేతలు కూడా హస్తంతో దోస్తీకి కసరత్తులు చేస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓ సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు ఊపందుకున్నాయి. భద్రాచలం నుంచి బీఆర్ఎస్ తరపున

6లో ▶



## హైదరాబాద్ సిటీకి మరో గౌరవం

- లక్క గాజులకు జీఐ ట్యాగ్
- తెలంగాణ నుంచి గుర్తింపు పొందిన 17వ వస్తువు
- త్వరలో సర్టిఫికెట్ ఇవ్వనున్నట్టు ప్రకటించిన జీఐ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నగరంలోని పాతబస్తీ లక్క గాజులకు భౌగోళిక గుర్తింపు లభించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని

6లో ▶



## రాష్ట్రంలో భానుడి ప్రతాపం

- రానున్న 5 రోజులు పెరగనున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఎండాకాలం ప్రారంభానికి ముందే సూర్యుడు మంట పుట్టిస్తున్నాడు. మార్చి మొదటి వారంలోనే వేడి విపరీతంగా పెరిగింది. రాష్ట్రంలోని సగం జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల సెల్సియస్‌ను దాటుతున్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో

6లో ▶



## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు.



మంథని( ప్రశ్న న్యూస్) చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎం.డీ. మంజూరు పోలియో కార్యక్రమం ప్రారంభించారు. ఆదివారం గ్రామంలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని వారి నిండు జీవితానికి బాటలు వేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ అధిష్టానం ఈసారి మారుమూల ప్రాంత మంథని నియోజకవర్గానికి ఎంపీ టికెట్టు ఇవ్వాలి

### బిజెపి పార్టీ మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి



**మంథని (ప్రశ్నన్యూస్ )** రానున్న పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ఈసారి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మారుమూల ప్రాంతానికి చెందిన మంథని నియోజకవర్గానికి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ టికెట్ కేటాయించాలని మంథని బిజెపి పార్టీ అధ్యక్షులు బూడిద తిరుపతి. బిజెపి పార్టీ ఆవిర్భావం నుండి జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఇప్పటివరకు చూసుకుంటే 1984లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి బిజెపి పొత్తులో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన గొట్టే భూపతి కి టికెట్ ఇవ్వడం జరిగిందని 1998 లో జరిగిన ఎన్నికల్లో స్థానికేతర రాలు అయినా సుగుణ కుమారికి బిజెపి టిడిపి పొత్తులో భాగంగా ఆమెకు టికెట్ కేటాయించారని 2009 పార్లమెంట్ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గానికి చెందిన మాతంగి నరసయ్యకి బిజెపి టికెట్ ఇవ్వడం జరిగిందని అనంతరం 2014లో టిడిపి బిజెపి పొత్తులో భాగంగా మంచిర్యాల్ నియోజకవర్గానికి చెందిన డాక్టర్ జానపాటి శరత్ బాబుకి టికెట్ ఇవ్వడం జరిగిందని అదేవిధంగా 2019 లో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ తరఫున రామగుండం నియోజకవర్గానికి చెందిన ఎస్ కుమార్ కి టికెట్ ఇవ్వడం జరిగిందని అయితే ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రంగాల్లో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మా మంథని నియోజకవర్గానికి ఈసారి బిజెపి పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిషాకి తెలంగాణ బిజెపి పార్టీ ఇన్చార్జ్ తరుణ్ చెక్కు సహాయ ఇంచార్జ్ సునీల్ బన్సల్ కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కే లక్ష్మణ్ కి మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈసారి మంథని నియోజకవర్గానికి ఎంపీ టికెట్ కేటాయిస్తారని దృఢ విశ్వాసంతో మా బిజెపి పార్టీ కార్యకర్తలు ఉన్నారని ఆయన తెలిపారు

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ



మంథని( ప్రశ్న న్యూస్ ) ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం ఈరోజు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతా రాణి బాలాజీ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పకుండా కుటుంబ సభ్యులు వేయించి పోలియో రహిత దేశంగా మార్చాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు భూ పెల్లి జ్యోతి, ఉయ్యాల రజిత, శశికళ అంగన్వాడీ టీచర్ లలిత. తదితరులు పాల్గొన్నారు

## గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణంతో మంథని దశ మారనుందా?



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజక వర్గంలోని గోదావరి నది పై బ్రిడ్జికి మంత్రి శ్రీధర్ బాబు 125 కోట్లు సాంక్షన్ చేయడం వల్ల ఈ ప్రాంతం మూడు జిల్లాలను కలుపుతూ. మంచిర్యాల్. పెద్దపల్లి భూపాలపల్లి లను కలుపుతూ కోల్ కారిడార్ గా మారే అవకాశం ఉంది ఇది నిర్మాణం అయినట్లయితే ఈ ప్రాంతం ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలకు మార్గం వేయనుంది ఏ విధంగా అంటే మంథని ని ఆనుకొని ఉన్న జైపూర్ జెన్కో తాటిచెర్ల మైన్స్ ఉండడం వలన రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది అంతేకాకుండా రైలు మార్గం కూడా ఈ ప్రాంతానికి వచ్చే అవకాశం లేకపోలేదు ఇలా ఎటు చూసినా ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే ఈ ప్రాంతం కోల్ కారిడారుగా మూడు జిల్లాలను కలుపుతూ ఏర్పడుతుందని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు ఏది ఏమైనా ఈ బ్రిడ్జి నిర్మాణం కావాలని మంథని రూపురేఖలు మారాలని మంథని కి మహర్దశ వచ్చేలా నిర్ణయాలు తీసుకుంటున్న మంత్రి శ్రీధర్ బాబు కు ఈ నిర్ణయం పట్ల మంథని ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన మంథనిఎంపీపీ కొండా శంకర్



మంథని( ప్రశ్న న్యూస్ ) ఆదివారం రోజున ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల%శీ% లోని గద్దలపల్లి ప్రాథమిక వైద్యశాల, మంథని బస్టాండ్ ప్రాంగణం లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. 5 తేదీ వరకు %శీ% నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ప్రతి గ్రామంలో పోలియో చుక్కలు వేయించేలా పిల్లల తల్లిదండ్రులకు తెలియచేసేలా ఆశా వర్కర్లు కృషి చేయాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి, ఎంపీటీసీ పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ నాయకులు కేకే రెడ్డి, మాజీ సర్పంచ్ ఐలి శ్రీనివాస్, డాక్టర్ సృజన్, సిహెచ్ఓ మేరీ సంపూర్ణ , హెచ్ఈఓ శ్రీనివాస్ , ఫార్మసీ విజయేందర్, ఏఎన్ఎం కవిత, హెల్త్ అసిస్టెంట్ దామోదర్, వైద్యులు, పిల్లలు, తల్లిదండ్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- నిత్యం మెడిటేషన్ యోగా నడక వంటి వ్యాయామం కనీసం 40 నిమిషాలు చేయాలి
- జనరల్ ఫిజిషియన్ డాక్టర్ విశ్వనాథ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఈ రోజు కొండాపూర్ డివిజన్ పరిధిలో గల అంజయ్య నగర్ శారదా హైస్కూల్ నందు హెూలిస్టిక్ హాస్పటల్, మసీద్ బండ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, రక్తపోటు, షుగర్, పల్స్, నేత్ర పరీక్షలతో పాటు ఈ.సీ.జీ. మొదలగు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ సందర్భంగా డాక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల మానవులు అనేక వ్యాధులకు గురవుతున్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కావున కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరు నిత్యం వ్యాయామం,మెడిటేషన్, యోగా, ధ్యానము, నడక, వంటి వ్యాయామాలు 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాలఉత్పత్తులు,చేపలు,గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు,ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు, సలహాలు పాటించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.మనం తీసుకొనే ఆహారం సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బందా నరేంద్రబాబు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు పాలం శ్రీను హాస్పిటల్ ప్రతినిధి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుములకు జాతీయ సేవారత్న అవార్డు ప్రధానం



మంథని( ప్రశ్నన్యూస్ ) పెద్దపల్లి జిల్లా మంథని కి చెందిన సంఘ సేవకులు,మాజీ జర్నలిస్టు లాయర్, వికలాంగుల హక్కుల సంఘం నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధి ఇనుముల సతీష్ కు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డును ప్రదానం చేశారు.ఈ మేరకు ఈరోజు అవార్డు సెలెక్షన్ కమిటీ చైర్మన్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ పెద్దపల్లి మాజీ ఎం.పి. చెలిమల సుగుణ కుమారి సింగరేణి జీ.ఎం.శ్రీ లలిత్ చేతుల మీదుగా శాలువా సన్మానం అవార్డు పత్రాన్ని, షీల్డ్ ను అందుకోవడం జరిగింది.కాగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈరోజు నిర్వహించిన బహుజన రైటర్స్ 7వ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవారత్న నేషనల్ అవార్డులను అందించారు..ఈ కార్యక్రమంలో మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్, యేలిషెట్టి అనిత, లోకే రాము,మున్సిపల్ కౌన్సిలర్లు సీపతి బాణయ్య, కుర్ర లింగయ్య,మాజీ సైనికులు మామిడాల సంతోష్ రెడ్డి, హైదరాబాద్ వి.ఎస్.టి.కార్మిక సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆయిలి శ్రీనివాస్,చకినాల శ్రీనివాస్, మీడియా ప్రతినిధి దోనేటి బాలకృష్ణ,బిజెపి నాయకులు దొనేటి సత్యం,సోదరుడు సంపత్ - రజిత, మంథని ప్రాంత నాయకులు గాజుల సాగర్,గుండా సతీష్ నవీన్ రావు,యాదండ్ల రామన్న,హైదరాబాద్ ప్రాంత ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.జాతీయ అవార్డు ఇచ్చి ప్రోత్సహం అందించినా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ కి,హాజరైన ఇతర మిత్రులకు హృదయ పూర్వక ధన్యవాదాలు ఇనుముల సతీష్, తదితరులు పాల్గొన్నారు

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

- ముఖ్యఅతిథిగా పాల్గొని కుట్టు మిషన్లు పంపిణీ చేసిన హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) స్వయం ఉపాది కల్పించడంలో భాగంగా లయన్స్ క్లబ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హెూప్ వ్యవస్థపక ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ హెూప్ ఫౌండేషన్ సంయుక్తంగా 4 కుటుంబాలకు అదివారం చందానగర్ హుడాకాలనీలో కుట్టు మిషన్లను అందజేశారు. తమ క్లబ్ ద్వారా ఇప్పటి వరకు ఏన్నో కుటుంబాలకు కుట్టు మిషన్లను అందచేనినట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. తమ క్లబ్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుత్నున్నట్లు, వేసవి కాలంలో పలు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లుగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ఆద్యక్షుడు మహిపాల్ రెడ్డి, చంద్రశేఖర్, సాయి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు .

## పసిపిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి పోలియో చుక్కలు తప్పనిసరి

### స్పెషలాఫీసర్ లు రామకృష్ణ, బాల త్రిపుర సుందరి



పాలేరు(ప్రశ్న న్యూస్) తల్లి గర్భం నుండి శిశువు జన్మించినప్పటి నుండి ఐదు సంవత్సరాలలోపు ప్రతి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిల్లలు ఎదుగుదలకు ఎంతో ముఖ్యమని ఎవరు ఎక్కడ ఏ ప్రాంతంలో ఉన్న పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని మేడిద పల్లి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి అన్నారు. మండల పరిధిలోని తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ పరిధిలో మొత్తం 23 పల్స్ పోలియో కేంద్రాల్లో 2.813 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయగా సుబ్లేడ్ పి హెచ్ సి పరిధిలో 24 పల్స్ పోలియో కేంద్రాల్లో 2.385మందికి పిల్లలకు పోలియో చుక్కలు వేయటం జరిగిందని మండల వ్యాప్తంగా 95 శాతం పోలియో చుక్కలు పిల్లలకి వేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. తిరుమలాయపాలెం సుబ్లేడ్ పరిధిలో రెండు మొబైల్ కేంద్రాలు ఏర్పాటు చేసి జన సంద్రోహం ఉన్న బస్టాండు ప్రధాన కోడల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రయాణికులకు సైతం అందుబాటులో మొబైల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు రామారావు వసుంధర శ్రీధర్ జడ్పిటిసి బెల్లం శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ పోలె పొంగు సంజీవయ్య బత్తుల వెంకటనారాయణ ఏవో నారేడి సీతరామిరెడ్డి హెచ్.వి మాధవి ఏఎన్ఎంలు సుభద్ర ఉపేంద్ర సుబ్లేడ్ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ మేడదపల్లి పంచాయతీ కార్యదర్శి సాలే ఉపేందర్ ఎంపీటీసీ ఎర్ర పుష్పలత వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## శ్రీ గిరి కొండపైన మూడోవ రోజు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

### హంశవహనం పై స్వామి అమ్మవార్ల దర్శనం

### వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవ నాడైన శ్రీ స్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్రహెూమం, చండీహెూమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.
అదే విధముగా ప్రదోషకాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హెూమాలు జరిపించబడుతాయి.హంస వాహనసేవ:ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లకు హంసవాహనసేవ జరిపించబడుతుంది.ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో హంస వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. ఈ కార్యక్రమములో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ ఢోల్ థాషా, మహిళా వీరగాసి కన్నడ జానపద కళా ప్రదర్శన, పురుషులు వీరగాసి కన్నడ కళా ప్రదర్శన, కాళికా నృత్యం, జాంజ్పథక్, జానపద పగటి వేషాలు, గొరవనృత్యం, బుట్టబొమ్మలు, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.

## సంపాదకీయం

# మలబద్ధకం వేధిస్తోందా.? ఉదయం ఈ పండు తినండి



బొప్పాయి పండును చాలా మంది ఇష్టంగా తింటుంటారు. తియ్యగా ఉండే ఈ పండు జ్యూస్ కూడా తాగుతుంటారు. ఈ పండు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు, మినరల్స్ అలాగే పొటాషియం, ఫైబర్, ఫోలేట్ పుష్కలంగా ఉన్నాయి.ఇదే కాకుండా, ఇందులో పాపైన్ ఎంజైమ్ కూడా ఉంటుంది. ఇది మీకు అనేక సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది. మీకు కడుపు సంబంధిత సమస్యలు ఉంటే, ఈ పండు మీకు అమృతం వంటిది. మలబద్ధకం సమస్య ఉన్నవారు ఉదయం పూట మల విసర్జన చేయడం చాలా కష్టంగా ఉంటుంది. మీరు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే, ఉదయాన్నే కేవలం ఒక కప్పు బొప్పాయిని తీసుకోవడం తీసుకుంటే మలబద్ధకం సమస్యకు చెక్ పెట్టవచ్చు. బొప్పాయిలో పపైన్ ఎంజైమ్ ఉంటుంది. పాపైన్



ఎంజైమ్ ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బొప్పాయిని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల జీర్ణక్రియ వేగంగా జరుగుతుంది. బొప్పాయి మీ శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది.శరీరం నుండి వ్యర్థ పదార్థాలు సులభంగా తొలగిస్తుంది. అలాగే ఉదయం పూట మల విసర్జనకు ఇబ్బంది పడే వారికి ఈ జ్యూస్ అమృతం లాంటిది. దీన్ని తీసుకోవడం ద్వారా మీరు మంచి ఆరోగ్యాన్ని పొందుతారు.

# వ్యాధి నిరోధక శక్తిని పెంచుకుందాం

కరోనా భయం రోజు రోజుకీ పెరిగిపోతోంది. ఒక్క తుమ్ము వినిపిస్తే చాలు. ఆ తుమ్మును తుమ్మిన వాళ్లు భయం భయంగా చుట్టూ చూస్తున్నారు. 'ఇది కరోనా తుమ్ము కాదు' అని చెప్పాలని ఉన్నా ఆ మాట గొంతులోనే మింగేయాల్సి వస్తోంది. తమను నేరస్థులుగా చూస్తున్న పొరుగువారి చూపులు ఆ తుమ్ము తుమ్మిన వారిని రోజులపాటు వెంటాడుతూనే ఉంటున్నాయి. తుమ్మును విన్నవాళ్లు, పదడుగులు కాదు ఇరవై అడుగుల దూరాన ఉన్నా సరే... పక్కన అణుబాంబు పేలినట్లు భయకంపితులవుతున్నారు. ఆ క్షణంలోనే ఒక అదృశ్య శక్తి ఏదో వచ్చి, ఇతరులెవ్వరికీ కనిపించని రక్షణ వలయాన్ని తమ చుట్టూ ఏర్పాటు చేస్తే బావుణ్నని దేవుళ్లకు దణ్నాలు పెట్టుకుంటున్నారు. భయం మనిషిని భయకంపితులను చేయడానికి కాదు, జాగ్రత్తలు పాటించడం కోసమే భయం ఉండాలి. దేహంలో వ్యాధి నిరోధకశక్తిని పెంచుకోగలిగితే... అదే మనకు మనంగా ఏర్పరుచుకునే ఒక రక్షణ వలయం. గ్రీన్ టీ, బ్లాక్ టీలు దేహంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి దోహదం చేస్తాయి. వీటిలో ఉండే పాలీఫెనోల్స్, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్‌లు దేహంలోని ఫ్రీ రాడికల్స్(ఈ ఫ్రీరాడికల్స్ దేహంలోని ఆరోగ్యకరమైన కణాలను నశింపచేస్తుంటాయి)ను నియంత్రిస్తాయి. క్యాబేజ్, పాలకూర, ఇతర ఆకు కూరల్లో 'ఏ.సి, ఈ' విటమిన్‌లతోపాటు ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్‌లు కూడా ఉంటాయి. ఇవన్నీ దేహంలో వ్యాధినిరోధక శక్తిని పెంచేవే. కాబట్టి వీటిని సమృద్ధిగా తీసుకోవాలి. వండే ముందు ఆకు కూరలను వేడినీటిలో ముంచి కడగడం మంచిది. డ్రై ఫ్రూట్స్, నట్స్‌లో విటమిన్‌లు, ఖనిజలవణాలుంటాయి. ఇవి దేహ నిర్మాణానికి దోహదం చేస్తాయి. సహజమైన చక్కెరలు, ప్రోటీన్‌లు దేహానికి శక్తినిస్తాయి. స్వచ్ఛమైన పుల్లటి పెరుగు కూడా దేహంలో ఇమ్యూనిటీని పెంచుతుంది. మన ఆహారంలో ఉపయోగించే పసుపు, ఆవాలు, ఇంగువ, ధనియాలు, మెంతులు, లవంగాలు, మిరియాలు, దాల్చిన చెక్క, వెల్లుల్లి, అల్లం, కరివేపాకు మంచి ఔషధాలు. ఇవి దేహంలో నిల్వ చేరిన వ్యర్థాలను, విషాలను విసర్జింపచేస్తాయి. కాబట్టి దేహం ఎప్పటికప్పుడు పరిశుభ్రమవుతుంటుంది. దాంతో వ్యాధి నిరోధకత కూడా సమర్థంగా పని చేస్తుంది. కాబట్టి రోజూ ఆహారంలో ఇవి ఉండేలా చూసుకోవాలి. కరోనా భయంతో మాంసాహారం మీద భయం పట్టుకున్న మాట వాస్తవమే. కానీ ఆరోగ్యకరంగా వండిన



మాంసాహారాన్ని తినవచ్చు. మాంసాహారంలో ఉండే ప్రోటీన్‌లు, జింక్, ఐరన్, ఒమేగా–3 తోపాటు ఇతర పోషకాలు దేహానికి అవసరం. మాంసాహారంలో ఔషధగుణాలున్న సుగంధద్రవ్యాలను వాడడం మంచిది. ఈ జాగ్రత్తలన్నీ దేహాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవడానికే. దేహం ఆరోగ్యంగా ఉన్నంత కాలం బయటి నుంచి ఎదురయ్యే అనేక వైరస్‌లకు వ్యతిరేకంగా తనంతట తానే పోరాడేశక్తిని కలిగి ఉంటుంది.

# పది నిమిషాల్లోనే నోరూరించే చాకోచిప్ కుకీస్



నచ్చిన వంటలు చేసుకుని తినడంలో వచ్చే కిక్కే వేరు. ఇక ప్రస్తుతం లాక్‌డౌన్‌లో ఇంట్లో బోరింగ్ ఫీల్ అవుతున్నవారు రకరకాల వంటలతో బిజీగా గడుపుతున్నారు. సాధారణ ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు లాక్‌డౌన్‌లో గరిటె తిప్పడంపై శ్రద్ధ పెడుతున్నారు. వంటలు, స్నాక్స్, సలాడ్స్ ఇలా ఎన్నో రకాల రుచికరమైన వాటిని చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఎప్పుడూ ఒకే విధమైన వంటకాలు చేయడం నచ్చలేని వాళ్లు కొత్తగా ఏదైనా తయారు చేయాలనుకుంటారు. అలాంటి వారు ఓ సారి చాకోచిప్ కుకీలను తయారు చేసి చూడండి. ఇది తెలిసిన వంటకమే అయినా తక్కువ పదార్థాలతో, చాలా తొందరగా చేయడం తెలిస్తే ఇక ఎప్పుడు దీనిని వదలరు. ఈ రకమైన బిస్కెట్లు తయారు చేయడానికి కేవలం పది నిమిషాలే సరిపోతుంది. అలాగే దీనికి ఓవెన్, ఎగ్స్ కూడా అవసరం లేదు. కావున శాఖాహార ప్రియులు కూడా లాగించేయవచ్చు. చిన్న వాళ్ల నుంచి ముసలి వాళ్ల వరకు అందరికి ఈ చాకోచిప్ కుకీలు నచ్చుతాయి. బయట భాగంలో క్రంచీగా, లోపల మృదువుగా ఉంటాయి. దీని తయారీకి మీకు కావలిసిందల్లా కేవలం మూడు పదార్థాలు. మరి అవేంటో తెలుసుకుందాం.

**దీనికి కావాల్సిన పదార్థాలు** 2 టేబుల్ స్పూన్లు – చాకో చిప్స్ 100 గ్రా – వెన్న 1/2 కప్పు – పొడి చేసిన చక్కెర 1 కప్పు – మైదా పిండి

**చాకోచిప్ కుకీలు ఎలా తయారు చేయాలో చుద్దాం..** ముందుగా ఒక గాజు గిన్నె తీసుకొని అందులో 100 గ్రాముల వెన్న వేసి మెత్తటి మిశ్రమంలా అయ్యే వరకు గిలకొట్టండి. అందులో అర కప్పు పొడిగా చేసిన చక్కెర కలపండి. దీనిని మెత్తగా కలపాలి. తరువాత ఇందులో ఒకటి పావు మైదా పిండిని జోడించండి. రుచికి సరిపడా ఉప్పు వేసి మరీ మెత్తగా, మరీ గట్టిగా కాకుండా మామూలుగా ఉండే పిండి ముద్దలా తయారు చేసుకోవాలి. 2 టేబుల్ స్పూన్ల చోకో–చిప్ కుకీలను వేసి పూర్తిగా కలపాలి. నాన్–స్టిక్ పాన్ తీసుకోని ఆయిల్ వేసి దానిపై వెన్న కాగితాన్ని ఉంచి మరోసారి నూనెతో తడపాలి. చేతులోకి కొద్దిగా పిండి ముద్దను తీసుకొని చిన్న బంతి లాగా చేసి అరచేతులతో దాన్ని కొంచెం వెడల్పు చేయాలి. పాన్‌లో సరిపోయేంతలా చిన్నగా చేసుకుని ప్రతి పిండి ముద్దకు మధ్యలో సరైన గ్యాప్ ఉంచాలి.ఇప్పుడు కుకీలకు కొద్దిగా చోకో–చిప్స్ జోడించండి. మీకు కావాలంటే కొంచెం ఎక్కువ వేసుకోండి. పాన్‌పై మూత పెట్టి తక్కువ మంటతో 10 నిమిషాల పాటు వేడి చేయండి. స్టవ్ కట్టేసి,గా పాన్‌పై మూత తీసి కుకీలు పూర్తిగా చల్లబడేదాకా ఆగండి. అంతే నోరూరించే టేస్టీ, క్రంచీ కుకీలు రెడీ. ఇంకేందుకు ఆలస్యం టెస్ట్ చేయండి.

# స్ప్రౌటెడ్ మిలెట్ దోసె,ఇడ్లీ విత్ జింజర్ చట్నీ

పిండి కోసం కావలసినవి: స్ప్రౌట్స్ – ఒక కప్పు (జొన్నలు, రాగులు, సజ్జలు)బీ ఉప్పుడు బియ్యం –ఒక కప్పుబీ మినప్పప్పు – ఒక కప్పుబీ మెంతులు – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంత.చట్నీ కోసం కావలసినవి: ధనియాలు – 2 టేబుల్ స్పూన్లుబీ పచ్చి సెనగ పప్పు – 2 టేబుల్ స్పూన్లుబీ అల్లం – చిన్న ముక్కబీ వెల్లుల్లి రెబ్బలు – 3 (లేకపోయినా పరవాలేదు)బీ మెంతులు – అర టీ స్పూనుబీ జీలకర్ర – ఒక టీ స్పూనుబీ ఎండు మిర్చి – 12బీ కరివేపాకు – పావు కప్పుబీ ఇంగువ – అర టీ స్పూనుబీ చింతపండు –పావు కప్పు కంటె ఎక్కువబీ బెల్లం పొడి – పావు కేజీ **పిండి తయారీ:** ఉప్పు మినహా పిండి కోసం చెప్పిన మిగతా పదార్థాలకు తగినన్ని నీళ్లు జత చేసి, సుమారు నాలుగు గంటలసేపు నానబెట్టాలి ˘నీళ్లు ఒంపేసి, నానబెట్టిన వాటిని గ్రైండర్‌లో వేసి మెత్తగా రుబ్బాక, ఒక పాత్రలోకి తీసుకోవాలి˘సుమారు ఎనిమిది గంటలపాటు ఈ పిండిని నానబెట్టాలి˘ఈ పిండితో దోసెలు, ఇడ్లీలు తయారుచేసుకోవచ్చు˘అల్లం చట్నీతో అందించాలి˘ఈ అల్పాహారం ఆరోగ్యానికి ఎంతో మంచిది.అల్లం చట్నీ

**తయారీ:** చింతపండుకు తగినన్ని నీళ్లు జత చేసి కొద్దిసేపు నానబెట్టాలి˘స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగాక, ధనియాలు, పచ్చి సెనగ పప్పు, లవంగాలు, మెంతులు, జీలకర్ర, ఎండు మిర్చి, కరివేపాకు, అల్లం ముక్క వేసి వేయించి ఒక పాత్రలోకి తీసుకోవాలి˘బాగా చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా చేయాలి˘నానబెట్టిన చింతపండు, కొద్దిగా నీళ్లు జత చేసి మరోమారు మిక్సీ పట్టాలి˘బెల్లం పొడి, ఉప్పు జత చేసి పచ్చడి మెత్తగా అయ్యేవరకు మిక్సీ పట్టాలి˘దోసె, ఇడ్లీలతో అందించాలి. ఇటువంటి ఆరోగ్యకరమైన వంటకాలను బామ్మలు, అమ్మమ్మలు మాత్రమే చెప్తారు. ఇందులో నూనె ఎక్కువగా వాడలేదు. మినుముకు విరుగుడైన అల్లం చట్నీతో తినడం వల్ల శరీరం గట్టి పడుతుంది.



# పనస వ్యర్థాలతో అల్ట్రాకెపాసిటర్లు

పనసపండులో మనం తినేది పిసరంతైతే.. వృథాగా పారబోసేది బోలెడంత. అయితే ఆస్ట్రేలియా యూనివర్శిటీ శాస్త్రవేత్తలు ఈ వ్యర్థానికి కొత్త అర్థం చెప్పారు. పనసతోపాటు దీని తోబుట్టువుగా భావించే డ్యూరియన్ పండు వ్యర్థాలను విద్యుత్తును నిల్వ చేసుకోగల అల్ట్రా కెపాసిటర్లుగా మార్చవచ్చునని వీరు ప్రయోగాత్మకంగా నిరూపించారు. అల్ట్రా కెపాసిటర్లకు, బ్యాటరీలకు కొంచెం తేడా ఉంటుంది. రెండింటిలోనూ విద్యుత్తును నిల్వ చేసుకోవచ్చుగానీ.. అల్ట్రా కెపాసిటర్లలో విద్యుత్తు విడుదల చాలా వేగంగా జరిగిపోతుంది. అంతే వేగంగా ఛార్జ్ కూడా అవుతుంది. వీటితో కొన్ని సెకన్లలోనే మన ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేసుకోవచ్చు. పనస, డ్యూరియన్ పండ్ల వ్యర్థాలను తాము ముందుగా కార్బన్ ఏరోజెల్‌గా మార్చామని, ఈ ఏరోజెల్ సాయంతో ఎలక్ట్రోడ్‌లను నిర్మించి పరీక్షించినప్పుడు ఆశ్చర్యకరమైన ఫలితాలు లభించాయని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త విన్సెంట్ జేమ్స్ తెలిపారు.ఇప్పటికే మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అల్ట్రా కెపాసిటర్ల కంటే పనస, డ్యూరియన్ పండు వ్యర్థాలతో చేసిన అల్ట్రా కెపాసిటర్ల సామర్థ్యం చాలా ఎక్కువగా ఉన్నట్లు పరీక్షల్లో తేలిందని చెప్పారు. ఈ కొత్త అల్ట్రా కెపాసిటర్లను చాలా చౌకగా తయారు చేసుకోవచ్చు కాబట్టి.. ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను చౌకగా రీఛార్జ్ చేసుకునేందుకు ఇవి బాగా ఉపయోగపడతాయని విన్సెంట్ గోమ్స్ వివరించారు. భూతా పోన్నతి నేపథ్యంలో వాతావరణ మార్పులను అడ్డుకునేందుకు సంప్రదాయేతర ఇంధన వనరులను మరింత సమర్థం గా ఉపయోగించుకునేందుకు ఈ కొత్త అల్ట్రా కెపాసిటర్లు ఎంతో ఉపయోగపడతాయని విన్సెంట్ గోమ్స్ చెప్పారు.



విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# తెలంగాణ కాంగ్రెస్ విజయుడు వెంపటి విజయ్ కుమార్

**- వైఎస్ హయాంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నేత - సీఎం రేవంత్ రెడ్డితోనూ స్పెషల్ అటాచ్ మెంట్**
**- రంగారెడ్డి జిల్లా రాహుల్ గాంధీ మీడియా బ్రిగేడ్ గా గుర్తింపు - పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారుపై పోరాటం**
**- పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పక్షాన నిలిచిన జర్నలిస్ట్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆయన పేరు వెంపటి విజయ్ కుమార్, వైఎస్సాఆర్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయం అది. తరచుగా వైఎస్ ను కలిసేవారు. దీంతో పాత్రికేయుడిగా విజయ్ అంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎనలేని ప్రేమ చూపించేవారు. ప్రజలకు నీలాంటి పాత్రికేయుడే కావాలయ్య అని అనేంత చనువు. వెంపటి విజయ్ కుమార్ సీనియర్ జర్నలిస్ట్. ఆయన పెళ్లికి వైఎస్సాఆర్ ను ఆహ్వానించారు. సీఎంగా తీరిక లేని సమయంలో ఉన్న వైఎస్, పెళ్లి శుభాకాంక్షలు చెబుతూ లేఖ పంపించారు. విజయ్ కుమార్ వైఎస్ఆర్ తో అత్యంత సన్నిహితంగా మెలిగేవారు. వైఎస్సాఆర్



హెలికాప్టర్ ప్రమాదంలో ఆకస్మిక మరణం రాష్ట్రానికే కాదు వ్యక్తిగతంగా విజయ్ కుమార్ కు తీరని లోటుగా మారింది. ఉమ్మడి రాష్ట్రానికి మహానేతగా, పేదలకు పెద్దన్నగా అందరికీ వెన్ను దన్నుగా నిలిచే వైఎస్ మరణం తీవ్ర శోకంలోకి నెట్టేసింది.

ఇవాళ వైఎస్ఆర్ జీవించి ఉంటే వెంపటి విజయ్ కుమార్ లాంటి వాళ్లు ఉన్నత స్థాయిలో ఉండేవారు. తనను నమ్ముకున్న వాళ్లను, పార్టీ కార్యకర్తలను, క్యాడర్ ను వైఎస్ ఎప్పుడూ గొప్పగా నిలబెట్టేవారు. మరోవైపు విజయ్ కుమార్ జర్నలిస్టుగా, రాహుల్ గాంధీ నేషనల్ కాంగ్రెస్ బ్రిగేడ్ లో కన్వీనర్ గానూ పని చేశారు. కాంగ్రెస్ దిల్లీ పెద్దలతోనూ విజయ్ కుమార్ మంచి పరిచయాలు కొనసాగిస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ సర్కారులో పేదలు, సామాన్య ప్రజలు, మధ్య తరగతి వాళ్లు అనేక రకాలుగా పథకాలు రాక ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యేలను, మంత్రులను కలవాలంటే ప్రజలకు అవకాశం ఉండేది కాదు. తమ కష్టాలు బాధలు చెప్పుకుందామంటే అధికారులు కనికరించే వారు కాదు. అదేమంటే ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పేవారు తప్ప సమస్య



పరిష్కారం అయ్యేది కాదు. ఈ సమస్యలకు పరిష్కారం ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలుగుతుంది అని ప్రజల్లో భావన నాటుకుంది. 2017లో రాష్ట్రానికి రేవంత్ రెడ్డి నాయకత్వం అవసరం అని ప్రజలు ఆలోచనలు చేస్తున్న సమయంలో కాంగ్రెస్ నాయకుడిగా, సీనియర్ జర్నలిస్టుగా వెంపటి విజయ్ కుమార్ గత సర్కారు వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో సఫలమయ్యారనే చెప్పవచ్చు. తన మాటలతో, తన వార్తలతో అన్యాయమైన పాలనను, నిరంకుశ విధానాలను ఎండగట్టి వాస్తవాలను ప్రజల ముందుంచారు. 2023 డిసెంబర్ 3న ఫలితాలతో జర్నలిస్ట్ సమాజం కూడా స్వేచ్ఛ వాయువులు



పీల్చుకుందంటే ఆ పాలన ఎంతటి భయంకరంగా ఉండేదో మీడియా ప్రతినిధులకు తెలియంది కాదు. ఈసారి వచ్చింది ప్రజల సర్కారు, కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి నికార్సైన పార్టీ



కార్యకర్తలకు, నీతి నిజాయితీతో కూడిన పాత్రికేయులకు పెద్ద వేస్తుందని జర్నలిస్ట్ సమాజం భావిస్తోంది.

## శ్రీశైలం దేవస్థానం లో మరోసారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలించిన ఈఓ పెద్ది రాజు

**- ఉత్సవాలలో ఎటువంటి లోపం లేకుండా రద్దీని అనుసరించి అన్నప్రసాద వితరణను జరిపిస్తుండాలన్నారు**
**- అనంతరం టోల్ గేట్ కూడలి, మల్లికార్జునసదనం కూడలి, వైద్యశాల కూడలి మొదలైన ప్రాంతాలను పరిశీలించారు.**



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా కార్యనిర్వహణాధికారి అన్నప్రసాద వితరణ, పలు పార్కింగు ప్రదేశాలు, ప్రధాన కూడళ్ళు మొదలైన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నదాన భవనములోని అన్నదాన ప్రదేశాలు, భక్తులు వేచి వుండే గదులు, వంటశాల మొదలైన వాటిని పరిశీలించారు. అదేవిధంగా వండిన వంటకాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ఉత్సవాలలో ఎటువంటి లోపం లేకుండా రద్దీని అనుసరించి అన్నప్రసాద వితరణను జరిపిస్తుండాలన్నారు. తగినంత మేరకు వంటకాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా భక్తులు అధికసమయం వేచివుండకుండా తగు ప్రణాళికతో ఎప్పటికప్పుడు అన్నప్రసాదాలను అందజేస్తుండాలన్నారు. అన్నప్రసాదభవనాన్ని, వంటశాలను తరుచుగా శుభ్రపరుస్తూ శుచిశుభ్రతలను పాటిస్తుండాలన్నారు. ఉత్సవాల సమయములో క్షేత్రపరిధిలో పలుచోట్ల స్వచ్ఛందసేవాకర్తలు కూడా అన్నదానాన్ని చేయడం జరుగుతున్నదని, అటువంటి సంస్థలకు దేవస్థానం నుంచి పూర్తి సహాయ సహకారాన్ని అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తరువాత యజ్ఞవాటిక, గణేశసదన్, విభూతిమఠం, ఆగమపాఠశాల మొదలైన చోట్ల ఏర్పాటు చేసిన పార్కింగు ప్రదేశాలను పరిశీలించారు. అన్ని పార్కింగు ప్రదేశాలలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని నీటిసరఫరా విభాగాన్ని ఆదేశించారు. అనంతరం టోల్ గేట్ కూడలి, మల్లికార్జునసదనం కూడలి, వైద్యశాల కూడలి మొదలైన ప్రాంతాలను పరిశీలించారు. అన్ని కూడళ్ళ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ వారి సమన్వయంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రతా విభాగం పర్యవేక్షకులను ఆదేశించారు. ముఖ్యంగా అన్ని కూడళ్ళలోనూ, రద్దీ ప్రదేశాలలోనూ విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది పోలీస్ సిబ్బంది సమన్వయంతో ఎప్పటికప్పుడు పాదాచారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కంట్రోల్రూమ్లో విధులు నిర్వహిస్తున్న అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించుకుంటూ సంబంధిత విభాగాలను అప్రమత్తం చేస్తూ సమన్వయంతో విధులు నిర్వహిస్తుండాలన్నారు.

## శ్రీశైల క్షేత్రం లో శాశ్వత అన్నప్రసాద వితరణకు కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ కు కృష్ణా జిల్లా వాస్తవ్యులు జ్యోష్ణ కుమార్ 1,00,000/-విరాళాన్ని ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం . ఫణిధర ప్రసాద్ కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

## శ్రీశైల స్వామి అమ్మవార్ల కు దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ

**ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న**
**దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులు**
**ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఈఓ పెద్ది రాజు**



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) మహాశివరాత్రి పురస్కరించుకుని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ వారు శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు కె. రాంబాబు, కార్యనిర్వహణాధికారి కె. ఎస్. రామరావు, అర్చకులు, వేదపండితులు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు సిబ్బంది ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు, అర్చకస్వాములు, వేదపండితులు, ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మఠం విరుపాక్షయ్యస్వామి, ఎం. విజయలక్ష్మి, ఓ. మధుసూదన్రెడ్డి దుర్గామల్లేశ్వర దేవస్థానం సిబ్బందికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాల సమర్పణ సంకల్పం పఠించబడింది. అనంతరం నూతన వస్త్రాలకు పూజాదికాలు జరిపించబడ్డాయి. ఆ తరువాత మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు ఫలపుష్పాలు, అమ్మవారికి పసుపు, కుంకుమలు గాజులు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం తరుపున ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు

**- కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్న రిపోర్టర్లు - పాత్రికేయులకు గత బీఆర్ఎస్ సర్కారు మొండి చేయి**
**- కనీసం హౌసింగ్ సొసైటీ కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి - కాంగ్రెస్ ప్రభుత్వంలో మీడియా ప్రతినిధులకు న్యాయం దక్కేనా**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం కోరుతోంది. గత బీఆర్ఎస్ సర్కారు పదేళ్లు పాలించినా ఒక్క గజం భూమిని సైతం జర్నలిస్టులకు కేటాయించని దుస్థితిలో ఉందని టీజేఎస్ఎస్ ఆందోళన వ్యక్తం చేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంలో అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించాలని, జర్నలిస్ట్ సమాజాన్ని సైతం పట్టించుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ కోరుతున్నారు.

ఈ మేరకు పేద పాత్రికేయులకు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి, హౌజింగ్ మంత్రి, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది



జర్నలిస్టుల్లో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపులు చేయాలని,

## తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకున్న శ్రీజ సాదినేని



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బాలనటిగా రంగస్థల ప్రవేశం చేసి, టీవీ, సినీ నటిగా, రచయిత్రిగా మారి, దర్శకురాలిగా ఎదిగిన శ్రీజ సాదినేనికి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కింది. ముప్పై మూడు తెలుగు నాటకాలకు దర్శకత్వం వహించిన తొలి మహిళగా శ్రీజ ఈ రికార్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముప్పై మూడు తెలుగు నాటకాలకు దర్శకత్వం వహించడమే కాకుండా వాటిని ఎన్నో పరిషత్తు పోటీలలో ప్రదర్శించి బహుమానాలు అందుకున్న తొలి మహిళా దర్శకురాలిగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో తనకు దక్కిన ఘనత, గౌరవాలతో పాటు ఈ రికార్డు కూడా లభించడం నటరాజు ఆశీర్వాదం అన్నారు. తనకు సహకరించిన తనతోటి నటీనటులు, సాంకేతిక నిపుణులు, ఆదరించిన ప్రేక్షకులు, అభిమానించిన శిష్యులు, ఆశీస్సులు అందించిన పెద్దలు వీరందరి వల్లే ఈ రికార్డు సాధించ గలిగానని, అందుకు

## నిండు ఆరోగ్యానికి రెండు చుక్కలు



శంషాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో ఒక్కరు కూడా పోలియో బారిన పడకుండా ఉండేందుకే కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమమే పల్స్ పోలియో అని రాజేంద్ర నగర్ టీబీ యూనిట్ సీనియర్ టీబీ లాబ్ సూపర్ వైజర్ మహ్మద్ రహీం అన్నారు. పల్స్ పోలియో సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల బూత్ లో మాట్లాడుతు, పిల్లలకు పోలియో రావడం వల్ల అది మెదడుకు పాకుతుందని, దీని వల్ల నరాల బలహీనత ఏర్పడే ప్రమాధం ఉందని, పోలియో వ్యాధికి టీకా తప్ప మరోక పరిష్కరం లేదని తెలిపారు. పోలియో ముప్పును అధిగమించేందుకు ఐదేళ్లలోపు



పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పిల్లల తల్లితండ్రులు భాధ్యతగా భావించి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఒక వేళ మీ పిల్లలకు మార్చి 3న పోలియో చుక్కలు వేయించ లేక పోయినచో మార్చి 4, 5 తేదీల్లో తమ తమ గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలియోను నిర్మూలించడానికి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చన, నరేష్, మధు తదితరులు పాల్గోన్నారు.

# మజ్లిస్ కోటను బీజేపీ బద్దలు కొడుతుందా.?

విరించి హాస్పిటల్స్ యజమానిగానే గాక మధు సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అనే ఐటీ సేవల సంస్థతో పాటు అమెరికాలో 'క్యూ ఫండ్' అనే ఫిన్‌కార్ప్‌నూ నడుపుతున్నారు. ఈమె భర్త విశ్వనాథ్ కూడా వ్యాపారవేత్తే. మాధవీలత లోపాముద్రా ఫౌండేషన్ పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, దాని ద్వారా చాలా కాలంగా పాతబస్తీ కేంద్రంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. పేదల బస్తీల్లో హెల్త్ క్యాంపులు పెట్టి, ఉచితంగా మందులు ఇవ్వటం, టైలరింగ్ కేంద్రాలు పెట్టి మహిళలకు శిక్షణనిచ్చి, వారికి తగిన పనిని ట్రస్ట్ తరపున కల్పించటంతో పాటు ప్రజ్ఞాపూర్ దగ్గర 4 లక్షల చదరపు అడుగుల్లో గోశాలను నిర్మించి దేశవాళీ ఆవులను పరిరక్షించుకోవాలనే ప్రచారం చేస్తున్నారు. కొవిడ్ సమయంలోనూ రోజూ వందలాది మందికి భోజనాన్ని ఉస్మానియా ఆసుపత్రికి పంపి స్థానికంగా మంచిపేరు తెచ్చుకున్నారు. అటు సాధుసంతులతో సమావేశాలు పెట్టించటం, ధార్మిక ప్రవచనాలు ఏర్పాటు చేయించి పాతబస్తీలోని హిందూ ఓటర్లలో చైతన్యాన్ని కలిగిస్తున్నారు.

### మొదటి నుంచి మజ్లిస్ కు పోటీ ఇచ్చేది బీజేపీనే

బీజేపీ లోక్‌సభకు బద్దం బాల్ రెడ్డి హయాంలో ఎంఐఎంకు గట్టిగా పోటీ ఇవ్వగలిగింది. 1991 లోక్‌సభ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీకి 4,54,823 ఓట్లు రాగా, బాల్‌రెడ్డికి 4,15,299 ఓట్లు వచ్చాయి. ఒవైసీ కేవలం 39,524 ఓట్లతో గెలిచారు. హైదరాబాద్ లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో ఇప్పటివరకు ఎంఐఎంకు వచ్చిన అతి తక్కువ మెజార్టీ ఇదే. అలాగే 1998 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బద్దం బాల్ రెడ్డికి 4,14,173 ఓట్లు, 1999 ఎన్నికల్లో 3,87,344 ఓట్లు సాధించి రెండో స్థానం సాధించారు. నాటి నుంచి బీజేపీ ఈ స్థానంలో తన పట్టును నిలుపుకుంటూనే వచ్చినా 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్, 2014 నుంచి నేటి వరకు బీఆర్ఎస్ సాయంతో ఎంఐఎం ఇక్కడ గెలుస్తూ వస్తోంది. కానీ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో ఎంఐఎం ఇప్పుడు కాస్త ఉక్కపోతను ఎదుర్కొంటోంది. విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల పరంగా దీన స్థితిలో ఉన్న పాతబస్తీలో పెద్ద సంఖ్యలో వివిధ ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన హిందీ మాట్లాడే ఓటర్లున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో బాగా చదువుకున్న, ఆర్థిక వనరులున్న, హిందీలో ప్రజలతో మమేకమయ్యే ఒక మహిళను బరిలో దింపితే త్రిముఖపోరులో సత్తా చాటవచ్చని బీజేపీ అంచనా. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఉమాభారతి, మోడీ, అమిత్ షా వంటి నేతల రోడ్ షోలు, స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ పలుకుబడి, ఎంబీటీ ఓటు బ్యాంకుతో పాటు దశాబ్దాలుగా ఒవైసీ అంటే మొహం మొత్తిన యువ, అభ్యుదయ ముస్లింల మద్దతూ తమకే లభిస్తుందని బీజేపీ అంచనా వేస్తోంది.

### ప్రభావం కోల్పోతూ వస్తున్న మజ్లిస్

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ కేంద్రంగా ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పార్టీ ఏర్పడి 66 ఏళ్లు అయింది. మజ్లిస్ ఆవిర్భావం తర్వాత 1960 వసంవత్సరంలో జరిగిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 24 డివిజన్లలో గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించింది. సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ నగరంలోని మల్లేపల్లి డివిజన్ నుంచి కార్పొరేటరుగా ఎన్నికయ్యారు. అనంతరం 1962వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగి, హైదరాబాద్‌లోని ఫత్తర్ గట్టి నియోజకవర్గం నుంచి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ ఎన్నికయ్యారు. 1967 ఎన్నికల్లో మూడు అసెంబ్లీ స్థానాలను మజ్లిస్ కైవసం చేసుకుంది. సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ మజ్లిస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి, 34 సంవత్సరాలు నిరంతరాయంగా ఆ పదవిలో కొనసాగారు. పాతబస్తీలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒవైసీ కుటుంబం పాగా వేసింది. గతంలో ఎంపీగా ఉన్న సలావుద్దీన్ ఒవైసీ మరణానంతరం అతని ఇద్దరు కుమారులు అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీలు వరుస విజయాలతో ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. ఓటమి ఎరగని వీరుల్లా ఒవైసీ బ్రదర్స్ రాజకీయాల్లో తనదైన పాత్ర పోషిస్తున్నారు. 1984 పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ విజయం సాధించారు. నాటి నుంచి వరుసగా ఆరుసార్లు ఎంపీగా గెలిచారు. 2002లో ఎంసీహెచ్ ఎన్నికలు జరిగినప్పుడు మజ్లిస్ మళ్లీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. 2007వ సంవత్సరంలో అసెంబ్లీ నుంచి మొట్టమొదటిసారి శాససభ మండలి ఎన్నికతో రాష్ట్ర శాసన మండలిలోకి ప్రవేశించింది. తండ్రి సాలార్ మరణం తర్వాత అతని పెద్దకుమారుడైన బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ పార్టీ పగ్గాలు చేపట్టారు. అసద్ నేతృత్వంలో 2009 గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో మజ్లిస్ విజయం సాధించింది. తెలంగాణలో గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ మలక్ పేట, నాంపల్లి, కార్వాన్, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకుత్ పురా, బహదూర్ పురా సీట్లను గెల్చుకొని తన సత్తాను చాటుకుంది. కానీ ప్రభావం తగ్గినట్లు మాత్రం స్పష్టమయింది. నాంపల్లి, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో ఏఐఎంఐఎం గట్టి పోటీని ఎదుర్కొంది. మజ్లిస్ యాకుత్‌పురా అభ్యర్థికి ఎంబీటీ నాయకుడు అమ్జదుల్లా ఖాన్ గట్టి పోటీ ఇచ్చి కేవలం 878 ఓట్ల తేడాతో ఓడిపోయారు. నాంపల్లిలోనూ కాంగ్రెస్ పార్టీతో హోరాహోరీ పోరు సాగింది.పాతబస్తీలో మజ్లిస్ ను ఓడించచం కష్టమే కానీ అసాధ్యం కాదు. హిందూ ఓట్లు అన్నీ ఏకీకృతం అయితే చీలిపోకుండా చూసుకుంటే మజ్లిస్ కోటను బద్దలు కొట్టేయవచ్చు.

# అతికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత

లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలువ బోతుందన్నారు. అతికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందన్న కేసీఆర్ బీఆర్ఎస్‌తో మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ మొదలైందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పట్టించుకోవద్దని శ్రేణులకు కేసీఆర్ సూచించారు. నేతలు, కార్యకర్తలు అధైర్య పడొద్దని, పార్టీ నేతలంతా కలిసి పని చేసే ఎన్నికల్లో విజయం సాధించాలని ఆయన సూచించారు.

### కరీంనగర్‌లో బీఆర్ఎస్ బహిరంగసభ

కరీంనగర్ నుంచి బీఆర్ఎస్ ఎన్నికల శంఖారావం పూరించనుంది. ఈ నెల 12న కరీంనగర్‌లో బీఆర్ఎస్ బహిరంగసభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభను బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో మొదట కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ముఖ్యనేతలతో సమావేశమై ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలు అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ విషయంలో గతంలో బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ విమర్శించిందని కేసీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని మాట ఇచ్చిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నీళ్లు, కరెంటు ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రాజెక్టుల్లో సమస్యలు రావడం సహజమని మిడ్ మానేరులో సమస్యలు వస్తే వెంటనే మరమ్మతులు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తు చేశారు. సమస్య వస్తే ప్రభుత్వాలు వెంటనే పూనుకొని పరిష్కరించాలన్నారు. ఒక పన్ను పొడైతే చికిత్స చేసుకుంటాం అంతే కానీ మొత్తం పళ్లన్నీ పీకి వేసుకోలేం కదా? అన్నారు.

# హైదరాబాద్‌లో మొగోడే దొరకలేదా.?

రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్, భరత్‌తో పాటు హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి మహిళా నేత మాధవీలతకు ఛాన్స్ ఇచ్చింది బీజేపీ అధిష్టానం. అయితే ఈ లిస్టుపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. నిత్యం ఏదో ఓ అంశంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచే రాజాసింగ్ ఇప్పుడు ఈ తొలిజాబితాపై కూడా సొంత పార్టీపైనే ఘాటు కామెంట్లు చేసినట్లుగా తెలుస్తోంది.అయితే హైదరాబాద్ పార్లమెంట్ స్థానం ఆశించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీ అధిష్టానం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది

. హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయించేందుకు మొగోడే దొరకలేదా.? అంటూ బీజేపీ అధిష్ఠానంపై ఘాటు వ్యాఖ్యలు చేసినట్లుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే ఇప్పటికీ పార్టీలో చేరిన మాధవీలతకు సీటు కేటాయించడంపై ఆయన తీవ్ర అక్కసంతో వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో బీజేఎల్పీ నేతగా అవకాశం దక్కకపోవడంతో ఇప్పటికే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్న క్రమంలో విజయ సంకల్ప యాత్రలోనూ పాల్గొనకపోవటం ఆ వార్తలకు బలం చేకూరుస్తుంది. అయితే విజయ సంకల్ప యాత్రలో పాల్గొనటం గురించి మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా "అంటే ఎంటీ" అని సెటైర్లు వేసినట్లు ప్రచారం సాగుతోంది.

# రాష్ట్రంలో భానుడి ప్రతాపం

అత్యధికంగా సిద్దిపేట, ములుగు, వనపర్తి జిల్లాల్లో 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, ఖమ్మం జిల్లా మధిర, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి, ములుగు జిల్లా తాడ్వాయి మండలాల్లో 38.9, భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలో 38.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఇదిలా ఉండగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కన్నా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆదివారం నుంచి గురువారం వరకు ఐదు రోజులపాటు ఎండ తీవ్రత కొనసాగే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు.

అత్యవసరమైతేనే బయటకు రావాలని ఎండ నుంచి రక్షణనిచ్చే దుస్తులు ధరించాలని చెబుతున్నారు. నీళ్లు ఎక్కువగా తాగాలని శరీరం డీహైడ్రేషన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అన్ని వర్గాలను మెప్పించేలా వైసీపీ మేనిఫెస్టో

మేదరమెట్ల వద్ద నిర్వహించబోయే సిద్ధం సభలోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను సీఎం జగన్ ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ సభ ఏర్పాట్లను ఎంపీ విజయసాయి రెడ్డికి అప్పగించింది. ఈ సభకు గత 3 సభల కంటే ఎక్కువ సంఖ్యలో జనసమీకరణ చేయనున్నట్టు సమాచారం. సుమారు 15 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాల అంచనా.మరోవైపు మార్చి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని ఎంపీ విజయసాయి రెడ్డి అభిప్రాయపడ్డారు. దీంతో మార్చి 10న మేనిఫెస్టోను విడుదల చేసి ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. మార్చి 10 తర్వాత సీఎం జగన్ నియోజకవర్గాల పర్యటన చేయనున్నట్టు విజయసాయి రెడ్డి తెలిపారు. వై నాట్ 175తో పాటు 25 ఎంపీ స్థానాల్లో విజయమే లక్ష్యంగా వైసీపీ ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. సిద్ధం సభలతో వైసీపీ గ్రాఫ్ అంతకంతకూ పెరుగుతోందని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే గత మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలకే పెద్ద పీట వేసిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈసారి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి మార్గాలకు ప్రాధాన్యత కల్పించనున్నట్టు తెలుస్తోంది. అయితే చాలా ఈజీగా ప్రజలకు సులభంగా చేరేలా తయారు చేయటంతో వైసీపీ మేనిఫెస్టో కూడా గత ఎన్నికల్లో విజయానికి ఒక కారణమని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే ఈసారి కూడా కలిసొచ్చిన ఆ పాత సెంటిమెంట్‌నే రిపీట్ చేయాలని వైఎస్ జగన్ భావిస్తున్నారట. అయితే ఈసారి ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉపాధి అవకాశాలతో పాటు పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేతం కోసం ప్రస్తుత పథకాల కొనసాగింపుతో పాటు కొన్ని కొత్త పథకాలు కూడా ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే ఇప్పటికే అన్ని వర్గాలను మెప్పించేలా మేనిఫెస్టో సిద్ధమైందని ఇక ప్రకటించటమే తరువాయి అని వైసీపీ శ్రేణులు చెప్తున్నాయి.

# సచివాలయం తాకట్టు ఎంత సిగ్గు చేటు

జగన్ మరో మెట్టు జారిపోతున్నారన్న నారా లోకేష్ ఇలాంటి వారిని ఏమనాలని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ పరువును అంతర్జాతీయస్థాయిలో మంటగలుపుతున్న ఈ సీఎంను ఏమనాలో, ఎవరితో పోల్చాలో మాటలు రావడం లేదని సెటైర్లు వేశారు.

# కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నియామకం

ఈ కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు.మేడిగడ్డ బ్యారేజీలోని ఫియర్లు కుంగిపోవటంతో అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై సమగ్రంగా విచారణ జరపాలని ఫిబ్రవరి 13న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. మూడు బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలను నిపుణుల అధ్వర్యంలో అన్ని కోణాల్లో పరిశీలించాలని ఎన్డీఎస్ఏ విజ్ఞప్తి చేసింది. స్పందించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మూడు బ్యారేజీలపై కమిటీని నియమిస్తూ మార్చి 2వ తేదీ శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది. బ్యారేజీలను పరిశీలించి, కుంగుబాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయాలను సిఫారసు చేయాలని ఈ కమిటీకి సూచించింది. నాలుగు నెలల్లోపు తమ రిపోర్టును అందజేయాలని కమిటీకి నిర్ణీత గడువును విధించింది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే

ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావ్ పార్టీ మారుతున్నట్లుగా గత కొంత కాలంగా వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో సహా ఇతర ముఖ్య నేతలతో సమావేశమై మంతనాలు కూడా జరిపారని తెలుస్తోంది. కాగా ఎంపీ ఎన్నికలకు ముందే ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని సమాచారం. అయితే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న తెల్లం వెంకట్రావు టికెట్ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్?లో చేరి భద్రాచలం నుంచి పోటీ చేసి గెలిచారు.కాగా ఎన్నికల ఫలితాల రోజే కాంగ్రెస్‌దే అధికారమని స్పష్టత వచ్చిన సమయంలోనే తెల్లం వెంకట్రావు మళ్లీ హస్తంలోకి తిరిగి వచ్చేస్తున్నారన్న వార్తలు ప్రచారమయ్యాయి. రేవంత్ రెడ్డిని కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే అటు ఫలితాలు వచ్చాయో లేదో ఇటు పార్టీ మార్పులు మొదలయ్యాయన్న చర్చ కూడా నడిచింది. అయితే అవి పాత ఫోటోలని ఆయన కొట్టిపడేశారు. అనంతరం పలుమార్లు కాంగ్రెస్ నేతలను కూడా కలవడంతో మళ్లీ కాంగ్రెస్‌లో చేరతారన్న వార్తలు తెరపైకి వచ్చాయి. కాగా ఇప్పుడు మళ్లీ తెల్లం వెంకట్రావుకు కాంగ్రెస్ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. పార్టీ మార్పులో భాగంగానే ఆయన సీఎంతో భేటీ అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు ఖమ్మం నుంచి ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శపథం చేశారు. మొత్తం ఖమ్మంలో 10 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. పొంగులేటి అనుచరుడైన తెల్లం బీఆర్ఎస్ నుంచి గెలుపొందగా హస్తానికి 9 సీట్లు వచ్చాయి. అయితే ఇప్పుడు తెల్లం కాంగ్రెస్ పార్టీలో చేరితో పొంగులేటి శపథం నెరవేరినట్లవుతుంది.

# హైదరాబాద్ సిటీకి మరో గౌరవం

కంట్రోలర్జనరల్‌ఆఫ్ పేటెంట్స్, డిజైన్స్ అండ్ ట్రేడ్మార్కుర్తింపును మంజూరు చేసింది.ఇదివరకే హైదరాబాద్ హలీమ్‌కు జీఐ ట్యాగ్ దక్కగా, తాజాగా లక్క గాజులు ఆ జాబితాలో చేరడం విశేషం. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన చార్మినార్ లాడ్‌బజార్ లాక్ బేంగిల్స్‌ను తెలుగులో లక్క రాళ్ల గాజులుగా పిలుస్తుంటారు. తాజాగా, ఈ లక్క గాజులకు చెన్నైలోని సెంట్రల్ గవర్నమెంట్ జీఐ రిజిస్ట్రీ శనివారం జీఐ రిజిస్ట్రేషన్ ట్యాగ్‌ను ప్రకటించింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో జీఐ ట్యాగ్ అందుకున్న 17వ ఉత్పత్తిగా లక్క గాజులు చోటు దక్కించుకున్నాయి.కాగా, హైదరాబాద్ నగరంలో పాతబస్తీ గాజులకు ప్రసిద్ధి అనే విషయం తెలిసిందే. ఇక్కడ వివిధ రకాల గాజులు తయారవుతుంటాయి. అందులో లక్క రాళ్ల గాజులు స్థానిక, అంతర్జాతీయ మార్కెట్‌లో బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ గాజుల తయారీ ప్రక్రియ ఎంతో క్లిష్టమైనది. రెసిన్ పదార్థాన్ని కొలిమిపై కరిగిస్తే లక్క వస్తుంది. ఆ తర్వాత దీన్ని వృత్తాకారంలో మలిచి, దానిపై రాళ్లు, పూసలు, స్ఫటికాలు, అద్దాలను హస్తకళాకారులు చేతులతోనే అందంగా తీర్చిదిద్దుతారు. అయితే, మారుతున్న కాలానికి అనుగుణంగా గాజుల డిజైన్లలో చాలా మార్పులొచ్చాయి. మొఘల్ వంశస్థుల కాలంలో ఈ కళ ఉద్భవించిందని చెబుతుంటారు. రాజ కుటుంబాల్లోని మహిళలు ఈ గాజులను విరివిగా ధరించేవారు. ఇప్పుడు వేడుకల్లో వీటిని ధరించడానికి మహిళలు ఇష్టపడుతున్నారు. లాడ్ బజార్‌లో మాత్రమే దొరికే ఈ లక్క గాజులకు జీఐ గుర్తింపు కోసం 2022లో క్రిసెంట్ హ్యాండీక్రాఫ్ట్స్ ఆర్టిజన్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ దరఖాస్తు చేసింది. దీనికి తోడుగా తెలంగాణ పరిశ్రమలు, వాణిజ్య శాఖ సహాయ సహకారాలు అందించింది. ఈ నేపథ్యంలో 18 నెలల పరిశీలన తరవాత జీఐ ట్యాగ్ మంజూరైంది. త్వరలోనే ధ్రువీకరణ పత్రం రానుంది.

# జనసేన అభ్యర్థులను ఓడించడానికి చంద్రబాబు చాలు

## -ఎంపీ కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పరిస్థితిని చూస్తే జాలేస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని నాని అన్నారు. ఆదివారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. కేవలం 24 సీట్ల కోసం చంద్రబాబు, లోకేశ్ దగ్గర జనసేన కార్యకర్తల ఆత్మగౌరవాన్ని పవన్ కళ్యాణ్ తాకట్టు పెట్టాడని విమర్శించారు. 2009 ఎన్నికల సమయంలో పంచలూడగొడతా అని అన్నాడు.. ఇప్పుడేమో పాతాళానికి తొక్కేస్తానని అంటున్నాడని చెప్పారు. వైఎస్ జగన్ నిలబెట్టిన అభ్యర్థులపై ఓడిపోయి ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అయినా గ్లాస్ గుర్తును ఓడించడానికి చంద్రబాబు చాలని విమర్శించారు.

పవన్ కళ్యాణ్ నిలబెట్టిన 24 మంది అభ్యర్థులను చంద్రబాబే ఓడిస్తాడని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలోనూ ఇచ్చిన మాట తప్పకుండా పనిచేసిన కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు జగన్ అని కేశినేని నాని కొనియాడారు. సంక్షేమం పేరుతో అభివృద్ధి చేయడం లేదని జగన్‌ను చంద్రబాబు విమర్శిస్తున్నారని అన్నారు. విజయవాడకు చంద్రబాబు వంద కోట్లయినా ఇచ్చాడా? అని నిలదీశారు. డ్రైనేజీ వ్యవస్థ కోసం తాను కేంద్రం నుంచి 400 కోట్లు తెస్తే.. ఆ నిధులను కూడా చంద్రబాబు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఆ నిధులు అన్నీ తన పలుకుబడి ఉపయోగించి తెచ్చినవే అని స్పష్టం చేశారు. ఈ విషయంలో చంద్రబాబుతో చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 33 వేల ఎకరాలను చంద్రబాబు రైతుల నుంచి తీసుకున్నాడని కేశినేని నాని ఆరోపించారు. తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ, కోర్టు తప్ప ఐదేండ్లలో నువ్వు కట్టిందేంటి? అని చంద్రబాబును నిలదీశారు. తాను వైసీపీలో చేరిన తర్వాత 100కి పైగా సచివాలయాలు ప్రారంభించానని తెలిపారు. అమరావతి కోసం చంద్రబాబు 3 వేల కోట్లు అయినా ఖర్చు చేశాడా? అని ప్రశ్నించారు. ప్రతి గ్రామానికి ఒక సచివాలయం కట్టి జగన్ ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారని స్పష్టం చేశారు. 80 వేల కోట్లతో మెడికల్ కాలేజీలు కట్టిస్తున్న వ్యక్తి జగన్ అని కొనియాడారు.

# పాకిస్థాన్ ప్రధానిగా వరుసగా రెండోసారి షెహబాజ్ షరీఫ్ ఎన్నిక



పాకిస్థాన్ ప్రధానమంత్రిగా వరుసగా రెండోసారి పాక్ ముస్లింలీగ్-నవాజ్ పార్టీ అగ్రనేత షెహబాజ్ షరీఫ్ ఎన్నికయ్యారు. 72 ఏళ్ల షెహబాజ్ దేశ 33వ ప్రధానిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. పీఎంఎల్-ఎన్ , పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ కూటమి తరపున షెహబాజ్ ప్రధాని పదవికి పోటీపడ్డారు. షెహబాజ్‌కు పోటీగా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ పార్టీ అభ్యర్థి ఒమర్ అయూబ్‌ఖాన్ బరిలో దిగారు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో ఇవాళ జరిగిన ఓటింగ్‌లో షెహబాజ్ షరీఫ్‌కు అనుకూలంగా 201 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి అయూబ్‌ఖాన్‌కు మద్దతుగా కేవలం 92 ఓట్లు మాత్రమే వచ్చాయి. దాంతో షెహబాజ్ ప్రధానిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. షెహబాజ్ షరీఫ్ రేపు (సోమవారం) ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# తిరుమలలో శ్రీవారి హుండీ ఆదాయం ఎంతంటే ?



తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 29 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 70,422 మంది భక్తులు దర్శించుకోగా 30,867 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.60 కోట్లు వచ్చిందన్నారు.తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజు ఆదివారం కపిలేశ్వరస్వామివారు కామాక్షి అమ్మవారి సమేతంగా సోమస్కందమూర్తిగా భూత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ఆలయం నుంచి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్‌జీవో కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. అనంతరం ఆలయంలో స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు .

# విరిగిన స్టీరింగ్ రాడ్.. పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు



వరంగల్ : ఓ ఆర్టీసీ బస్సు అదుపు తప్పి పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట నుంచి భోజర్వు గ్రామానికి వెళ్తున్న పల్లె వెలుగు బస్సు చెన్నారావుపేట మండలం పాపయ్యపేట శివారులో అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగే సమయంలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్నారు. స్టీరింగ్ రాడ్ విరగడంతో బస్సు అదుపు తప్పినట్లు స్థానికులు తెలిపారు. ప్రయాణికలో ఒకరికి మాత్రమే స్వల్పంగా గాయాలయ్యాయి. మిగిలిన ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డట్లు డీఎం తెలిపారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడి దర్శనం



తిరుపతి : శ్రీనివాసమంగపురం కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజు ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు రాజగోపాలస్వామివారి అలంకారంలో కల్పవృక్ష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఊంజల్‌సేవను వైభవంగా నిర్వహించి సర్వభూపాలవాహనంపై ఊరేగించారు.రేపు కల్యాణ వేంకటేశ్వరస్వామి గరుడసేవవార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం రాత్రి గరుడ వాహనసేవను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీవారి గరుడసేవకు ఆలయంలో టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. ఆలయంలో ప్రత్యేక పుష్ప, విద్యుత్ దీపాలంకరణలు పూర్తి చేశామని అన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విజిలెన్స్, పోలీస్ విభాగాల సమన్వయంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్ తో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు.

# ఏడాది పూర్తి చేసుకున్న 'బలగం'..

## వేణు ఎమోషనల్ పోస్ట్



గత ఏడాది చిన్నసినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'బలగం' తెలంగాణలోని కుటుంబ మూలాలు, భావోద్వేగాల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కమెడియన్ వేణు ఎల్దండి దర్శకత్వం (డెబ్యూ) వహించిన ఈ చిత్రం తెలంగాణ నాడిని పల్లెటూరి ప్రేమలని ప్రతి ఇంట్లో బంధాలని చాలా సహజంగా చూపించి కళ్ళు తెరిపించింది. ఇక ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చిన తర్వాత తెలంగాణలోని ప్రతి పల్లెటూరిలో ఈ సినిమా ప్రదర్శించారంటే ప్రేక్షకులకు ఎంత దగ్గరయ్యిందో అర్థం చేసుకోవచ్చు. కేవలం రూ. 3 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన బలగం రూ.23 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.ఇదిలావుంటే నేటితో ఈ మూవీ విడుదలై సంవత్సరం పూర్తైంది. ఈ సందర్భంగా దర్శకుడు ఈ సినిమాను గుర్తు చేసుకుంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. బలగంను ఇంత ఆదరించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ మరోసారి నా ధన్యవాదాలు అంటూ వేణు రాసుకోచ్చాడు. ఈ సినిమాలో ప్రియదర్శి , కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా నటించగా.. వేణు ఎల్దండి, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచనా రవి కీలక పాత్రల్లో కనిపించారు.

# ఇది సామాన్యుల కథ..

## ఎమోషనల్‌గా 'షరతులు వర్తిస్తాయి!' ట్రైలర్




కీడా కోలా ఫేమ్ టాలీవుడ్ యువ నటుడు చైతన్య రావు, భూమి శెట్టి ప్రధానపాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. ఈ సినిమాకు కుమార స్వామి (అక్షర) దర్శకత్వం వహిస్తుండగా.. స్టార్ లైట్ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై శ్రీలత, నాగార్జున సామల, శ్రద్ధ, శ్రీకుమార్ గుండా తదితరులు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా మార్చి 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు 'పన్నెండు గుంజాల' సాంగ్, టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల వద్ద నుంచి మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ దేశంలో ఉన్న ఎనభై శాతం సామాన్యుల కథనే మన ఈ సినిమా అన్న డైలాగ్‌తో ట్రైలర్ మొదలవుతుంది.. కరీంనగర్ జిల్లాలో ఓ మధ్య తరగతి కుటుంబానికి చెందిన చిరంజీవి (చైతన్య రావు) తల్లి, తమ్ముడు, చెల్లి బాధ్యతలను భుజానికి ఎత్తుకొని బ్రతుకుతుంటాడు. అయితే అదే ప్రాంతానికి చెందిన విజయశాంతితో చిరంజీవికి పెళ్లి అవుతుంది. ఈ క్రమంలోనే అనుకోకుండా చిరంజీవి ఒక బిజినెస్‌లో మోసపోతాడు. అయితే చిరంజీవి మోసపోయిన బిజినెస్ ఏంటి. ఈ ప్రమాదం నుంచి చిరంజీవి ఫ్యామిలీ ఎలా బయటపడింది అనే కథాంశంతో ఈ సినిమా వస్తుంది. దిగువ మధ్యతరగతి కుటుంబ జీవితాల ఆధారంగా వచ్చి.. ఫుల్ ఎమోషనల్‌గా సాగిన ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

# రూమర్స్‌కు చెక్..

## భర్తను మళ్లీ ఫాలో చేస్తున్న నయనతార



స్టార్ కపుల్స్ నయనతార, విగ్నేష్ శివన్ విడిపోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయినా విషయం తెలిసిందే. రీసెంట్‌గా నయనతార తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నుంచి విగ్నేష్ శివన్‌ని అన్ ఫాలో చేయడంతో వీరిద్దరు విడాకులు తీసుకోబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఈ రూమర్స్‌కు తాజాగా చెక్ పెడుతూ నయనతార తిరిగి విఘ్నేశ్‌ను ఫాలో అవుతుంది. అలాగే, విఘ్నేశ్ ఆమె ఫొటోను ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేశారు. దీంతో ఈ వ్యవహారానికి ముగింపు పడింది. ఇక సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు సమాచారం. నయనతార, విగ్నేష్ శివన్‌లు ఏడేళ్లపాటూ ప్రేమించుకుని పెద్దల అంగీకారంతో 2022 జూన్‌లో పెళ్లి చేసుకున్నారు. ఇక పెళ్లికంటే ముందే సరోగసి ద్వారా ఇద్దరు పిల్లలకు తల్లి దండ్రులు అయ్యారు.

# ఓటీటీలోకి వస్తున్న కన్నడ సూపర్ హిట్ మూవీ

# 'బ్యాచిలర్ పార్టీ'



కన్నడ స్టార్ హీరో సప్త సాగరాలు దాటి ఫేమ్ రక్షిత్ శెట్టి సొంత ప్రోడక్షన్ సంస్థ పరమవా స్టూడియోస్ బ్యానర్ నుంచి వచ్చిన తాజా చిత్రం 'బ్యాచిలర్ పార్టీ' . అభిజిత్ మహేష్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో దిగంత్, అచ్యుత్ కుమార్, యోగి, సిరి రవికుమార్ ప్రధాన పాత్రల్లో నటించారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా మార్చి 04 నుంచి స్ట్రీమింగ్ కానుంది. అయితే ఈ ఓటీటీ స్ట్రీమింగ్ అనేది కేవలం కన్నడ వరకే ఉంటుందా? తెలుగు డబ్బింగ్ కూడా అందుబాటులోకి తీసుకొస్తారా అనేది తెలియాల్సి ఉంది. పరమ్ వహ్ స్టూడియోస్ బ్యానర్‌పై రక్షిత్ శెట్టి, జీఎస్ గుప్తా నిర్మాతలుగా వ్యవహరించారు.

# 'ఆ ఒక్కటీ అడక్కు'

## మ్యూజికల్ ప్రమోషన్ షురూ..

### - ఫస్ట్ సింగిల్ టైం ఫిక్స్




టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. ఈ సినిమాకు మల్లి అంకం దర్శకత్వం వహిస్తుండగా.. ఫరియా అబ్దుల్లా కథనాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ఓ మేడం ఐయామ్ వెయిటింగ్ ఫర్ యూ అంటూ సాగే ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. పూర్తి పాటను మార్చి 04న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక ఈ సినిమాను నిర్మిస్తుండగా.. వెన్నెల కిషోర్, జామీ లివర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు రచయిత –అబ్బూరి రవి, ఎడిటర్ – చోటా కె ప్రసాద్, డోప్ –సూర్య, సంగీత దర్శకుడు – గోపీ సుందర్, ఆర్ట్ డైరెక్టర్ – జె కె మూర్తి, సహ నిర్మాత – భరత్ లక్ష్మీపతి, దర్శకుడు– మల్లి అంకం. మార్చి 22 న ఈ సినిమా విడుదల కానుంది.

# హిలేరియస్‌గా


## 'ప్రేమలు' తెలుగు ట్రైలర్




రీసెంట్‌గా మలయాళంలో బ్లాక్ బస్టర్ అయిన తాజా చిత్రం ప్రేమలు. హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌తో తీసిన ఈ మూవీ రూ.11 కోట్ల బడ్జెట్‌తో వచ్చి కేవలం 15 రోజుల్లోనే రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక ఈ సినిమాను తెలుగులో టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్.ఎస్ కార్తికేయ విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా తెలుగు వెర్షన్‌కు సంబంధించి పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. మార్చి 08న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఇక ఈ ట్రైలర్ చూస్తే.. హైదరాబాద్?లో జరిగిన ఓ పెళ్లిలో రేణు (మమితా బైజూ)ను చూసి ఇష్టపడతాడు సంతోష్ (నెల్సన్ కే గఫూర్). ఈ విషయాన్ని రైలులో రేణుకు చెప్పేందుకు సచిన్ ప్రయత్నిస్తాడు. అయితే, రేణు నిద్రలో ఆ మాట వినదు. ఈ సీన్?తో ట్రైలర్ మొదలైంది. రేణును ప్రేమలో పడేసేందుకు హైదరాబాద్?లోనే గేట్ కోచింగ్ తీసుకునేందుకు సచిన్ డిసైడ్ అవుతాడు. అయితే సంతోష్ రేణును ప్రేమలో పడేశాడా. రేణు సంతోష్‌కు ఒకే చెబుతుందా అనేది తేలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ ట్రైలర్ రీసెంట్‌గా ఫేమస్ అయిన కుమారి ఆంటీ రిఫరెన్స్ వాడుకున్నారు. 'ఈ ఫ్రెండ్ జోన్ అనేది కుమారి ఆంటీ లాంటిదిరా.. పబ్లిసిటీ, పైసలు రెండు ఉంటాయి కానీ ప్రశాంతత ఉండదు' అనే ట్రైలర్‌లో ఫన్నీగా సాగింది. ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు.

## అంబానీ ప్రీవెడ్డింగ్ సెలబ్రేషన్స్..

## భర్తతో డ్యాన్స్ చేసిన దీపికా పదుకొణె



అపర కుబేరుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ –రాధికా మర్చంట్ త్వరలో ఓ ఇంటివారు కాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో వీరి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి సెలబ్రిటీలు హాజరయ్యారు. అయితే ఈ వేడుకలో ఖాన్ త్రయం నాటు నాటు పాటకు స్టెప్పులేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సెలబ్రేషన్స్‌లో బాలీవుడ్ క్యూట్ కపుల్ రణ్‌వీర్–దీపికా కూడా డ్యాన్స్ చేశారు. దీపికా పదుకొణె, రణ్‌వీర్ సింగ్‌లు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీపిక పదుకొనే త్వరలో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతుంది. ఈ విషయాన్ని దీపికా పదుకొణె, రణ్‌వీర్ సింగ్‌లు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. సెప్టెంబర్ లో డెలివరీ కాబోతున్నట్టు వారు వెల్లడించారు. అయితే ప్రకటించిన అనంతరం తొలిసారిగా అంబానీ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ కనిపించారు. ఇద్దరూ కలిసి స్టేజీపై దిల్ దధక్ నే దో పాటకు డ్యాన్స్ చేశారు. అక్కడితో ఊరుకోకుండా.. స్టేజీ దిగాక ఇద్దరూ దాండియా ఆడుతూ ఎంజాయ్ చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# చందానగర్ సర్కిల్‌లో చైన్ మెన్‌లదే హవా

- అక్రమ కట్టడాల వైపు కన్నెత్తి కూడా చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు
- టౌన్ ప్లానింగ్ ఏసీపి నుండి డిసి వరకు మేనేజ్ చేసేది చైన్ మెన్ ఉద్యోగులే
- చోద్యం చూస్తున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు
- అనుమతులిస్తున్నారంటూ తప్పించుకుంటున్న రెవెన్యూ యంత్రాంగం
- కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నా పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు







**శేరిలింగంపల్లి (పశ్న న్యూస్)** శేరిలింగంపల్లి చందానగర్ సర్కిల్ లో పరిధిలోని ఆరు డివిజన్ లలో విచ్చలవిడిగా కండ్లకు కనపడేటట్టు, ఎటువంటి నిబంధనలు పాటించకుండా, అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు జరుగుతున్న, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతున్న.టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూస్తా పాపాన పోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులు టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో ఉన్న అధికారులను మేనేజ్ చేసుకొని అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలను యదేచ్చగా కడుతున్నారు. దీనికి ముఖ్య కారణం ఎన్నో సంవత్సరాల నుండి టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో స్థిరపడ్డ కొంతమంది అధికారులు ఉన్నత అధికారులు,ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై అక్రమార్కుల నుండి పెద్ద మొత్తంలో ఆమ్ ఆమ్యాలు అందుకొని ఎవరి వాటాలు వారికి పంచుతూ యదేచ్చగా అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారు.నోటరీ స్థలాలలో వాణిజ్య భవనాలు నిర్మిస్తున్న, అనుమతులు పరిమితికి మించి అధికంగా బహుళ అంతస్తులు నిర్మిస్తున్న, ఎవరిని ఎట్లా మేనేజ్ చేసుకోవాలో సలహాలు సూచనలిస్తూ అక్రమార్కుల పనులు ఏదేచ్చగా జరిగేటట్టు జాగ్రత్త పడుతున్నారు.సంవత్సరాల నుండి శేరిలింగంపల్లి చందానగర్ టౌన్ ప్లానింగ్ లో అక్రమార్కులకు సలహాలు సూచనలు ఇచ్చి పనికానిస్తున్న అధికారులు, అక్రమంగా కట్టడాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమార్కులకు పరదలు కట్టికోని, రంగులు వేసుకుని నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఐడియాలు ఇస్తూ కొత్త ట్రెండ్ కు శ్రీకారం చుట్టారు.ఇప్పటికైన ఉన్నత అధికారులు మేల్కొని అక్రమార్కులను అడ్డుకట్టు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన రవాణా శాఖ మంత్రి



**హైదరాబాద్ (పశ్న న్యూస్) :** రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లాలో ఓ కార్యక్రమానికి వెళ్తుండగా ఆయన హైదరాబాద్ నుంచి షాద్ నగర్ వరకు ఆర్టీసీ బస్సులో ఆకస్మికంగా ప్రయాణించారు. బస్సులో ప్రయణిస్తున్న ప్రయాణికులతో ముచ్చటించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందుతున్న ఉచిత ప్రయాణం.. ప్రయాణం వల్ల ఆదా అవుతున్న డబ్బులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే మరో వెయ్యి కొత్త బస్సులు వస్తున్నాయని ఎవరికి ఇబ్బందులు ఉండవని హామీ ఇచ్చారు. మంత్రి ఆసాంతం నిలబడే ప్రయాణించడం విశేషం. మంత్రి వెంట దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కూడా ఉన్నారు.

## పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి : మంత్రి కోమటిరెడ్డి




**నల్లగొండ (పశ్న న్యూస్):** 5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి దారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం అయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలోచిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుత పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిందన్నారు. ఇందుకుగాను 981 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించినట్లు మంత్రి తెలిపారు.

# జీరా ప్రభుత్వ భూములలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు

- సికింద్రాబాద్ లో 11 వేల కోట్ల ప్రభుత్వ భూముల కబ్జా
- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఎవరు.?
- రెవిన్యూ లీజ్ ల్యాండ్ భూములలో భారీగా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న ఎస్టేట్ అధికారులు
- అనుమతి లేని నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- వివరాల కోసం ఫోన్ చేసిన ఎత్తని ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్
- ఎసిపి, సెక్షన్ ఆఫీసర్ కనుసైకిల్లోని జోరుగా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలపై కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) రెవెన్యూ విలేజ్ ల్యాండ్ భూములలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీగా అక్రమ నిర్మాణాలను బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహించడం పరిపాటిగా మారింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అధికారులు భారీగా లంచాలు తీసుకొని భూములలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వివరాల కోసం ఎస్టేట్ అధికారి శ్రీధర్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా మారిందని ఆయన హస్తంతోనే చాలా ప్రభుత్వ భూములు స్వాహా అయినాయని స్థానికులు మండిపడుతున్నారు. రెవిన్యూ ఎస్టేట్ భూములలో యదేచ్చగా అక్రమ నిర్మాణ జోరు సాగుతున్నాయి ఎస్టేట్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఇద్దరు కుమ్మక్కై బహిరంగంగా కబ్జాదారులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలకు కేవలం ఒకటే నోటీసు ఇస్తూ అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహించడం విడ్డూరంగా మారిందని జీరా లోని పక్కింటి నెంబర్ 5-3-314, లో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంది. ప్రభుత్వాదానికి భారీగా గండికోడుతూ టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోవడంలేదని అధికారులకు అక్రమ నిర్మాణదారులతో అంతర్గత ఒప్పందాలు ఉన్నాయి కాబట్టే నిబంధనలకు విరుద్ధంగా లీజు గడువు తీరిన తర్వాత వాటిని స్వాధీనం చేసుకోకుండా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక ఏసీపీ స్థాయి అధికారి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం విడ్డూరంగా మారింది. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ ఎస్టేట్ అధికారుల అవినీతితోనే భారీ స్థాయిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా చైన్ మెన్ భూషణ్ ఈ అక్రమ నిర్మాణాలకు భారీగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.



### నోటీసులు ఇవ్వరు.. చర్యలు తీసుకోరు..

బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అధికారులు తోడు ఉండడం పట్ల జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేయించడానికి రెవిన్యూ ఎస్టేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంత స్థాయిలో అవినీతి పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎంపీగా పోటీకి నటుడు ఆలీ

- టికెట్ ఇస్తే గెలుపు తథ్యం - జగన్ మనసులో ఆలీకి చోటు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల్లో పోటీ చేయాలని అలీ భావిస్తున్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా చట్టసభల్లో అడుగు పెట్టాలన్న బలమైన ఆకాంక్ష అలీలో ఎప్పటి నుంచో ఉంది. సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉన్నా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ దక్కలేదు. అందుకే గత ఎన్నికల్లో టిడిపి నుంచి వైసీపీలో చేరారు. కానీ అప్పటికే వైసీపీ అభ్యర్థుల ప్రకటన పూర్తయింది. దీంతో అలీ ఎన్నికల ప్రచారానికి పరిమితం కావాల్సి వచ్చింది. వైసిపి అధికారంలోకి రావడంతో అలీని జగన్ ప్రయారిటీ ఇచ్చారు. ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడిగా పదవి ఇచ్చారు. ఆ పదవిలో కొనసాగుతున్న అలీ వైసీపీలో యాక్టివ్ గా పనిచేస్తూ వస్తున్నారు. అందుకే ఈ ఎన్నికల్లో అలీకి ఛాన్స్ ఇవ్వాలని జగన్ భావిస్తున్నారు.అలీ సొంత నియోజకవర్గం రాజమండ్రి. అక్కడ కేంద్రంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అలీ. రాజమండ్రి నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది ఆలీ ఆకాంక్ష. కానీ సామాజిక సమీకరణల్లో భాగంగా రాజమండ్రి ఇచ్చే ఛాన్స్ లేదు. దీంతో అలీ సైతం పునరాలోచనలో పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా తనకు అనుకూలమైన అసెంబ్లీ నియోజకవర్గాలపై తొలుత దృష్టి పెట్టారు. ముస్లింలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. కానీ అక్కడ వైసీపీలో సీనియర్లు ఉన్నారు. దీంతో ఎక్కడైనా ఎంపీగా పోటీ చేస్తే మేలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు వైసీపీ 9 జాబితాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 80 అసెంబ్లీ స్థానాల్లో సిట్టింగ్లను మార్చారు. త్వరలో కొద్దిపాటి మార్పులు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి తరుణంలోనే అలీకి సీఎంవో నుంచి పిలుపు వచ్చినట్టు తెలుస్తోంది. జగన్ కర్నూలు లేదా నంద్యాల పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలని అలీకి సూచించినట్లు సమాచారం. ఆ రెండు నియోజకవర్గాల్లో ముస్లిం ఓటు బ్యాంకు అధికం. వైసీపీకి పట్టు ఉండడం, అలీ సెలబ్రిటీ కావడంతో తప్పకుండా విజయం సాధిస్తారని హై కమాండ్ కు నివేదికలు అందాయి. అందుకే జగన్ ప్రత్యేకంగా అలీని పిలిచి ఈ విషయం చెప్పినట్లు సమాచారం.

అయితే అలీ కర్నూలు కంటే నంద్యాల వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. వైసిపి తర్వాత ప్రకటించే జాబితాలో అలీ పేరు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే అలీకి బంపర్ ఆఫర్ తగిలినట్లే.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588